

రాయచోటిలో రమ్యకు ప్రథమ బహుమతిని అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, చిత్రంలో మంత్రి మండిపల్లి సతీమణి హారిత, అర్చన విద్యాసంస్థల అధినేత మదన్‌మోహన్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి కడప ఎడిషన్ ఇన్‌చార్జ్ సుంకోజి దేవేంద్రాచారి



కడపలో జరిగిన ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిని శ్వేతకు అందిస్తున్న వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరికృష్ణ, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ అబ్బిగారి నరసయ్య, బ్యూరో ఇన్‌చార్జ్ ఎక్కంటి ఆంజనేయులు, మాజీ కార్పొరేటర్ సరస్వతమ్మ తదితరులు



రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు



రాయచోటిలో ముగ్గుల పోటీకి పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలు

అవనిపై హరివిల్లు..

- అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు
- ఉత్సాహంగా ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ముత్యాల ముగ్గుల పోటీలు
- నూతన శోభను సంతరించుకున్న రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం
- కడప వికాస్ హైస్కూల్‌లో పండుగ వాతావరణం
- రాయచోటి అర్చన కాలేజీలో మహిళల సందడే..సందడి..



రాయచోటిలో ప్రథమ బహుమతి పొందిన ముగ్గు



రాజంపేటలో ముగ్గుల పోటీల్లో మొదటి విజేత పి.సుమలతకు బహుమతి ప్రదానం చేస్తున్న శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ శరత్‌కుమార్‌రాజు, కుటుంబ సభ్యులు, ఆంధ్రజ్యోతి సెకండ్ ఇన్‌చార్జ్ కొండూరు కృష్ణమరాజు, రాజంపేట పీసీ ఇన్‌ఛార్జి ఎం.రామచంద్రయ్య, ఏడీవీటీ మేనేజర్ శ్రీధర్ తదితరులు



కడపలో ప్రథమ బహుమతి పొందిన ముగ్గు



కడప వికాస్ హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు

కడపలో...

కడప కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రానున్న సంక్రాంతి పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని మన సంస్కృతీ, సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో చేపట్టిన చుక్కల రంగవల్లుల పోటీతో పుడమితల్లి శోభిల్లింది. 19 సంవత్సరాలుగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సారథ్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం స్థానిక ఐటీఐ సమీప వికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్... ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు ఉత్సాహంగా మహిళలు, యువతులు పాల్గొన్నారు. ఉదయం 9గంటల నుంచే మహిళలు, యువతుల ముగ్గుల పోటీలు జరిగే కేంద్రానికి ఉత్సాహంగా చేరుకుని వారి పేర్లు నమోదు చేసుకున్నారు. వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరిక్రిష్ణ మాట్లాడుతూ మహిళలకు... సంప్రదాయాలకు విలువనివ్వడం ఆంధ్రజ్యోతికే సొంతమని తెలిపారు. 2025 నూతన సంవత్సరంలో మొట్టమొదటి పండుగ సంక్రాంతి పర్వదినం అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల లోగిళ్ళలో మూడు రోజుల పాటు సంతోషకరంగా సంబరాలు అంబరాన్నంటేలా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదన్నారు. రానున్న సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాలలో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఆంధ్రజ్యోతి కడప బ్రాంచ్ మేనేజర్ అబ్బిగారి నరసయ్య మాట్లాడుతూ ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద ఎత్తున హాజరుకావడం చాలా సంతోషంగా ఉందన్నారు. పోటీలలో గెలుపోటములు సహజమని, ఓటమిని గెలుపుగా మార్చుకునేలా సాధన చేయాలన్నారు. కడప బ్యూరో ఇన్‌చార్జ్ ఎక్కంటి ఆంజనేయులు మాట్లాడారు. ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా విజయలక్ష్మి, స్వర్ణలత, సరస్వతమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సీనియర్ సబ్ ఎడిటర్ దేవినేని వెంకటరమణ, కడప పీసీ ఇన్‌చార్జ్ జాన్ విలియం, రిపోర్టర్లు పి.నాగమల్లయ్య, చంద్రారెడ్డి, నాగయ్య, ఏబీఎన్ ఫోటోగ్రాఫర్స్ మౌలా, వీరా, ఫోటోగ్రాఫర్ రత్నయ్య పాల్గొన్నారు.

వీరే విజేతలు

ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రథమ విజేతగా ఎస్.శ్వేత (కడప), ద్వితీయ విజేతగా సునీత (ప్రొద్దుటూరు), తృతీయ విజేతగా అనూష (ప్రొద్దుటూరు) నిలిచారు.

రాజంపేటలో..


రాజంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్, శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్... ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)' సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు రాజంపేట, కోడూరు, ప్రొద్దుటూరు చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి సుమారు 100 మంది పైబడి మహిళలు హాజరై రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా మహిళలు పోటీలు పడి మన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడే రీతిలో పోటాపోటీగా ముగ్గులు వేశారు. దీంతో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం రంగవల్లులతో కొత్తశోభను సంతరించుకుని సంక్రాంతి పండుగను ముందుగానే ఆహ్వానించినట్లు అయింది. శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ కొండూరు శరత్‌కుమార్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కొండూరు కుటుంబీకుల చేత విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద 6 వేలు, 4 వేలు, 3 వేల రూపాయల చొప్పున అందజేశారు. మరో 10 మందికి వెయ్యి రూపాయలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. హాజరైన వారందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేసి ప్రతి ఒక్కరికీ భోజన సౌకర్యాన్ని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ వారు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ కొండూరు శరత్‌కుమార్‌రాజు, సీఈవో శంకర్‌రాజు, డైరెక్టర్లు భరత్‌కుమార్ రాజు, ప్రణతి, ఆంధ్రజ్యోతి సెకండ్ ఇన్‌చార్జ్ కొండూరు కృష్ణంరాజు, రాజంపేట ఆంధ్రజ్యోతి పీసీ ఇన్‌చార్జి ఎం.రామచంద్రయ్య, ఏడీవీటీ మేనేజర్ బట్టు శ్రీధర్, స్కూల్ ప్రిన్సిపాల్ విజయనిర్మల, వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ, కార్యనిర్వాహకులు సంపూర్ణ, ప్రభాకర్, కొండూరు సుగుణమ్మ, కృష్ణవేణి, ఏబీఎన్ ప్రతినిధి ఈశ్వరయ్య, రాజంపేట పట్టణ ఆంధ్రజ్యోతి విలేకరి ఉదయగిరి కల్యాణ్, ఓబులవారిపల్లె విలేకరి హరి తదితరులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

రాజంపేటలో జరిగిన ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతిని పి.సుమలత (ప్రొద్దుటూరు), ద్వితీయ బహుమతిని పి.విజయలక్ష్మి (కొత్తమాధవరం), తృతీయ బహుమతిని ఆకుల రెడ్డికళ (ఎల్లాగడ్డ, రాజంపేట) అందుకున్నారు. వీరికి వరుసగా 6 వేలు, 4 వేలు, 3 వేలు చొప్పున కొండూరు శరత్‌కుమార్‌రాజు అందచేశారు.

రాయచోటిలో..

రాయచోటి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరంలో ఉన్న అర్చన విద్యాసంస్థల ఆవరణలో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లేవిధంగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో చేపడుతున్న సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీల్లో 145 మంది మహిళలు పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. పోటీలో పాల్గొన్న మహిళలు ముగ్గులు చాలా బాగా వేశారని, వారందరినీ ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో గత 19 సంవత్సరాలుగా సంక్రాంతి ముగ్గుల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జ్ సుంకోజి దేవేంద్రాచారి తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా ఈ ముగ్గుల పోటీలు జరుగుతున్నాయన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కడప, రాయచోటి, రాజంపేటలో ఈరోజు ముత్యాల ముగ్గుల పోటీలు జరిగాయన్నారు. ముత్యాల ముగ్గుల పోటీలు విజయవంతంగా జరిగేందుకు సహకరించిన అర్చన విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ.. ఏటా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తోందని ఆంధ్రజ్యోతి అన్నమయ్య జిల్లా బ్యూరో ఇన్‌చార్జ్ గౌనిపల్లె శ్రీనివాసులు అన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీల్లో పాల్గొన్న వాళ్లే నిజమైన విజేతలన్నారు. తెలుగునాట మొదటి పండుగ సంక్రాంతి అని.. ఈ పండుగలో ముగ్గులు ప్రధాన ఆకర్షణ అన్నారు. అందుకే ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో మహిళల కోసం ముగ్గులు పోటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరిత అన్నారు. ఈ ముగ్గులను చూస్తుంటే వారం ముందే సంక్రాంతి వచ్చినట్లుగా ఉందన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి పండుగని, అప్పుడే తెలుగు లోగిళ్లలో సంక్రాంతి సంబరాలు మొదలయ్యాయని అర్చన విద్యాసంస్థల వ్యవస్థాపకులు పి.మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ఏడాది సంక్రాంతి ముగ్గుల పోటీలను తమ విద్యాసంస్థల్లో నిర్వహించిన ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈనెల 12న అర్చన విద్యాసంస్థల వద్ద బండలాగుడు పోటీలు ఉంటాయని తెలిపారు. సంక్రాంతి పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.



రాజంపేటలో ప్రథమ బహుమతి పొందిన ముగ్గు

విజేతలు వీరే..

పోటీల్లో పాల్గొన్న మహిళలు వేసిన ముగ్గులను జ్యోతి, తేజ, సంధ్య అనే మహిళలు పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఇందులో మొదటి బహుమతిని కడపకు చెందిన రమ్య గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతిని లక్ష్మీ, తృతీయ బహుమతిని హిమబిందు గెలుచుకున్నారు. వీరిలో మొదటి బహుమతి విజేతకు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ చేతుల మీదుగా బహుమతిని అందజేశారు. ద్వితీయ బహుమతి విజేత లక్ష్మీకి రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖా మంత్రి మడిపల్లె రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరిత చేతుల మీదుగా అందజేశారు. తృతీయ బహుమతి హిమబిందుకు అర్చన విద్యాసంస్థల వ్యవస్థాపకుడు మదన్‌మోహన్‌రెడ్డి అందజేశారు. ఈ ముగ్గులను హరిత, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ విడివిడిగా పరిశీలించి.. సంతోషం వ్యక్తం చేశారు. రెండు గంటలకుపైగా మహిళలు ఎంతో ఓపికగా ఈ పోటీలో పాల్గొనడం సంతోషకరమన్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లా విజేత రెడ్డిరాణి



ప్రథమ బహుమతి పొందిన ముత్యాల ముగ్గు

మదనపల్లె, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా విజేతగా మదనపల్లెకు చెందిన ఉత్తరాది రెడ్డిరాణి ఎంపికయ్యారు. మదనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల వేదికగా ఆదివారం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీల్లో 76 మంది పాల్గొన్నారు. ఈ పోటీలకు స్థానిక స్పాన్సరర్లుగా జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలు, ఆర్.కె.జ్యువెలర్స్ ఎస్.ఎ.నస్రీన్‌తాజ్ వ్యవహరించారు. మదనపల్లెకు చెందిన వి.రెడ్డిరాణి, ఎ.పద్మ, వి.రెడ్డిరాజేశ్వరి వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, స్పాన్సరర్లు జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, ఆర్.కె.జువెలర్స్ అధినేత పచ్చిపాల తులసి, ఎస్.ఎ.నస్రీన్‌తాజ్ విజేతలకు బహుమతులు అందజేశారు. చిత్తూరు, తిరుపతి, మదనపల్లెల్లో మొదటి బహుమతి సాధించిన ముగ్గురిలో మదనపల్లెకు చెందిన వి.రెడ్డిరాణిని జిల్లా స్థాయి విజేతగా న్యాయనిర్ణేతలు ఎంపిక చేశారు.



రెడ్డిరాణికి ప్రథమ బహుమతి అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, చిత్రంలో జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, ఆంధ్రజ్యోతి పీసీ ఇన్చార్జి శ్రీనివాసులు, రిపోర్టర్ గోపీ

అప్పులు చేయడంలో వైసీపీ, టీడీపీ దొందూ దొందే

- ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి

పులివెందుల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రజలను పన్నులు, చార్జీలతో బాదడంలో, ప్రజల పేరుచెప్పి అప్పులు చేయడంలో వైసీపీ, టీడీపీ దొందూ దొందే అని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి అన్నారు. పులివెందులలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే కూటమి ప్రభుత్వం విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై రూ.15,485 కోట్ల అదనపు భారం మోపిందన్నారు. త్వరలో భూములు, స్థలాలు, ఇళ్లపై 20 శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచబోతున్నారని, నగరాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాపై యూజర్ చార్జీలు విధించబోతున్నారని తెలిపారు. వస్తువుల రవాణాపై ఒకశాతం సెస్సు విధించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయమన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయల పైచిలుకు అప్పు చేసిందని, స్వర్ణాంధ్ర అంటే ఇదేనా అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. సమావేశంలో సీనియర్ నాయకులు తిరుపాలరెడ్డి, నాగరాజు, శివ, వెంగల్‌రెడ్డి, ధనుష్, అమర్‌నాథ్‌రెడ్డి, చిన్నకోట నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

సీమ సమస్యలు పట్టించుకోరా..?

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు ఎంఏ గఫూర్

6

రాళ్లు, కర్రలతో ఇరువర్గాల ఘర్షణ

- ఆరుగురికి తీవ్ర గాయాలు
- ఉద్రిక్త వాతావరణంలో ఎన్.గొల్లపల్లె

6



నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా పింఛన్ల తనిఖీలు

- వైద్య నిపుణులతో 6 టీములు ఏర్పాటు
- తొలి విడతలో మంచానికి పరిమితమైన 1611 మంది పరిశీలన
- ఈ నెల 30 వరకూ కొనసాగనున్న తనిఖీలు

కలికిరి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి జిల్లా వ్యాప్తంగా వికలాంగుల పించన్లను తనిఖీ చేసే కార్యక్రమం మొదలు కానుంది. దీనికి కోసం వైద్య నిపుణులతో మొత్తం 6 టీములు ఏర్పాటు చేశారు. టీముల వారీగా తనిఖీలు చేయాల్సిన మండలాలను తేదీల వారీగా విభజించారు. మొదటి రోజు సోమవారం ఆరు మండలాల్లో తనిఖీలు ప్రారంభిస్తున్నారు. జిల్లాలో తొలి విడతలో పూర్తిగా మంచానికే పరిమితమై లేక ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి నిర్వీర్యులై నెల నెలా రూ.15 వేల వంతున పింఛను తీసుకుంటున్న వారిని పరిశీలించనున్నారు. జిల్లాలోని 30 మండలాల్లో మొత్తం రూ.15 వేల వంతున పింఛను తీసుకుంటున్న వారు 1611 మంది వున్నారు. ప్రత్యేక వైద్య నిపుణులతో కూడిన వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల అర్హతను నిర్ధారించనున్నారు. ఈ నెల 30 వరకూ ఈ తనిఖీలు కొనసాగనున్నాయి. ఇవి పూర్తయిన అనంతరం ఫిబ్రవరిలో రూ.6 వేల వంతున వికలాంగుల పింఛను తీసుకుంటున్న వారికి సాంకేతిక పరికరాలతో వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. వీరికి సమీప ఆసుపత్రుల్లో వైద్య బృందాలు పరీక్షలు నిర్వహించనున్నాయి. శారీరక వైకల్యం, అంధత్వం, చెవుడు, మానసిక వైకల్యం, బహుళ వైకల్యాలు వంటి వారికి రెండో విడతలో ఆయా వైద్య నిపుణులు సాంకేతిక పరీక్షలు నిర్వహించనున్నారు.



జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు

మొత్తం వికలాంగుల పింఛన్ల తనిఖీలను పర్యవేక్షించడానికి జిల్లా స్థాయిలో కలెక్టరు అధ్యక్షతన ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. డీఆర్‌డీఏ పీడీ మెంబర్ కన్వీనరుగా వుంటారు. ప్రభుత్వ వైద్య కళాశాల సూపరింటెండెంట్, డీఎంహెచ్‌ఓ, డీసీహెచ్‌ఎస్, జిల్లా కుష్ఠువ్యాధి అధికారి, డీపీవో, జడ్పీ సీఈవో, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ప్రతినిధి ఒకరు.. ఈ కమిటీలో సభ్యులుగా వుంటారు.

వైద్య నిపుణులతో 6 బృందాలు ఏర్పాటు

జిల్లాలోని 33 (ఇందులో 3 మున్సిపాలిటీలు) మండలాల్లో మొదటి విడత పింఛన్లు తనిఖీ చేయడానికి 12 మంది వైద్య నిపుణులతో 6 టీములను ఏర్పాటు చేశారు. అన్ని టీముల్లోనూ కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చెందిన వైద్య నిపుణులున్నారు. ఒక్కో టీముకు ఆయా మండలాల్లోని పింఛన్ల సంఖ్యను బట్టి మూడు నుంచి 10 మండలాల వంతున కేటాయించారు. ప్రతి టీముకు ఏఏ మండలాల్లో ఏఏ తేదీల్లో తనిఖీలు చేయాలన్నదీ నిర్దేశించారు.

నిమ్మనపల్లెలో అత్యధిక పింఛన్లు

జిల్లాలో రాయచోటి, రాజంపేట, మదనపల్లె, పీలేరు, గుర్రంకొండ, పీటీఎం మండలాల్లో సోమవారం తనిఖీలను ప్రారంభిస్తున్నారు. ఇక జిల్లాలో నిమ్మనపల్లె మండలంలో అత్యధికంగా 153 మందికి రూ.15 వేల పింఛన్లు అందుతున్నాయి. ఈ మండలంలో ఆరు రోజులపాటు తనిఖీలు నిర్వహించనున్నారు. ఇక నియోజకవర్గాల వారీగా తంబళ్లపల్లెలో అత్యధికంగా 476 పింఛన్లున్నాయి. ఆ తరువాత వరుసగా పీలేరులో 390, మదనపల్లెలో 281, రాయచోటిలో 196, రాజంపేటలో 149, కోడూరులో 119 మందికి రూ.15 వేల పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.

బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యుల్లో గుబులు

సదరమ్ క్యాంపుల్లోనూ ఇతరత్రా వైద్య శాఖ ద్వారా బోగస్ సర్టిఫికెట్లు జారీ అయినట్లు ప్రభుత్వం వద్ద సమాచారం ఉంది. అనేక రకాల వత్తిళ్లతో పాటు వివిధ ప్రలోభాల కారణంగా ఆయా వైద్య నిపుణులు అర్హత లేని వారికి కూడా సర్టిఫికెట్లు జారీ చేసిన కారణంగానే బోగస్ పింఛన్లు చోటు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత తనిఖీల్లో అనర్హులకు సర్టిఫికెట్లు జారీ చేసినట్లు తేలిన సంబంధిత వైద్య నిపుణులపై తదుపరి చర్యలుంటాయా అనే అంశంపై వైద్య వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. తాజాగా జాయింట్ కలెక్టరు ఆదర్శరాజేంద్రన్ వైద్య బృందాలతో శనివారం నిర్వహించిన సమావేశంలో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు తెలిసింది.

ముందస్తు సంక్రాంతి శోభ

- ఆకట్టుకున్న ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ముగ్గులు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

కడప కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. కడప, రాయచోటి, రాజంపేటలలో జరిగిన ముగ్గుల పోటీలకు మహిళలకు అధిక సంఖ్యలో పాల్గొని రంగ వల్లులు తీర్చిదిద్దారు. కడప జిల్లా 19 సంవత్సరాలుగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సారథ్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం స్థానిక ఐటీఐ సమీప వికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్... ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు ఉత్సాహంగా మహిళలు, యువతులు పాల్గొన్నారు. వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పదిమందికి కన్సొలేషన్ బహుమతులు పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.

12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పాల్గొంటున్నా...

ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలలో 12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పాల్గొంటున్నా. రాష్ట్ర స్థాయి పోటీలకు రెండుసార్లు వెళ్లాను. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు వెలిబుచ్చారు.

-ఎస్.శ్వేత, మొదటి బహుమతి (కడప).

ఏడుసార్లు పోటీల్లో పాల్గొన్నా...

ఇప్పటివరకు ఏడుసార్లు ముగ్గుల పోటీలలో పాల్గొన్నా. ఈరోజు ద్వితీయ విజేతగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే సంవత్సరం ప్రథమ విజేతగా నిలిచేందుకు కృషి చేస్తా.

- సునీత, ద్వితీయ బహుమతి (ప్రొద్దుటూరు)

మొదటిసారి పాల్గొన్నా...

ముగ్గుల పోటీలలో మొట్ట మొదటిసారి పాల్గొన్నా. తృతీయ విజేతగా ఎంపిక కావడం చాలా సంతోషాన్నిచ్చింది. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

-జి.అనూష, తృతీయ బహుమతి (ప్రొద్దుటూరు)

రాజంపేటలో...

రాజంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజంపేటలోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం జరిగిన ముత్యాల ముగ్గుల పోటీలకు మహిళలు పోటెత్తారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగువల్లులు తీర్చిదిద్దారు. 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి ఫర్‌ఫెక్ట్... ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)' సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు రాజంపేట, కోడూరు, ప్రొద్దుటూరు చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి సుమారు 100 మంది పైబడి మహిళలు హాజరై రంగవల్లులు వేశారు. ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతుల కింద 10 మందిని ఎంపిక చేసి వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 10 వేల రూపాయల మొత్తాన్ని అందజేశారు. వారిలో భవితరామం, వి.మరిని, పి.అరుణ, ఆర్.ప్రవల్లిక, నాగమ్మ, వి.సంధ్య వి.దివ్య, జి.నవీన, ఎస్.విజయలక్ష్మీ, లక్ష్మీదేవి, రెడ్డికళ, విజయలక్ష్మీ, సుమలత ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. మిగిలిన సుమారు 90 మందికి స్టీల్ క్యారియర్ ప్రోత్సాహక బహుమతి కింద అందజేశారు. న్యాయనిర్ణేతలుగా రేణుక, సరిత, సుభద్రమ్మలు వ్యవహరించారు. గిఫ్ట్ హ్యాంపర్‌ల లోగోలను సుప్రజ, కావేరి, నందిని, లక్ష్మీప్రసన్న, రేవతి వేశారు.



కడపలో ముగ్గులను పరిశీలిస్తున్న స్కూల్ ప్రతినిధులు, ఆంధ్రజ్యోతి సిబ్బంది, న్యాయ నిర్ణేతలు



రాజంపేటలో ముగ్గులను పరిశీలిస్తున్న స్కూల్ ప్రతినిధులు, న్యాయనిర్ణేతలు, ఆంధ్రజ్యోతి సిబ్బంది



రాయచోటిలో ముగ్గులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదన్‌మోహన్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి సిబ్బంది



రాజంపేటలో ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు



రాజంపేటలో తృతీయ బహుమతి పొందిన ముగ్గు



రాజంపేటలో విజయలక్ష్మికి ద్వితీయ బహుమతి అందచేస్తున్న శరత్‌కుమార్‌రాజు కుటుంబ సభ్యులు



రాజంపేటలో ఆకుల రెడ్డికళకు తృతీయ బహుమతి అందచేస్తున్న దృశ్యం



రాజంపేటలో పదిమందికి కన్సొలేషన్ బహుమతులు అందచేస్తున్న శరత్‌కుమార్‌రాజు, తదితరులు

5 సార్లు ప్రథమ బహుమతి పొందాను...

నేను ఇప్పటివరకు 5 సార్లు ప్రథమ బహుమతి పొందాను. కడప, రాజంపేటలలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. నేను ప్రొద్దుటూరులో టైలరింగ్, మ్యాచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాను. నా భర్త వీరభద్రుడు (బేల్దారి) ప్రోత్సాహంతో ఇప్పటికే కడప, రాజంపేట తదితర ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న పోటీల్లో పదేళ్లుగా పాల్గొంటున్నాను. వాటిల్లో 5 సార్లు ప్రథమ బహుమతి పొందగా మిగిలిన సార్లు ద్వితీయ, తృతీయ బహుమతులు పొందుతూనే ఉన్నాను. ఇది నాకెంతో ఆనందంగా ఉంది. ఈ ముగ్గులను ప్రోత్సహించడం వల్ల మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది. ఇందుకు ఆంధ్రజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- వి.సుమలత (ప్రథమ బహుమతి), ప్రొద్దుటూరు.

చాలా ఆనందంగా ఉంది...

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. పోటీల్లో నాకు రెండో బహుమతి రావడంతో ఎంతో సంతోషంగా ఉంది. మహిళలను ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- విజయలక్ష్మీ (ద్వితీయ బహుమతి), కొత్తమాధవరం

ఆంధ్రజ్యోతి వారికి కృతజ్ఞతలు

మహిళలను ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి వారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముగ్గుల పోటీల్లో మూడో బహుమతి 3 రూపాయలు రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇలాగే మహిళలను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేయాలి.

-ఆకుల రెడ్డికళ (తృతీయ బహుమతి), ఎల్లాగడ్డ, రాజంపేట

రాయచోటిలో...

రాయచోటి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరంలో ఉన్న అర్చన విద్యాసంస్థల ఆవరణలో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఆకాశంలోని హరివిల్లు నేలపై వాలిందా అన్నట్లుగా.. వారం రోజుల ముందుగానే.. సంక్రాంతి సంబరాలు మొదలైనట్లుగా.. మహిళలు పోటీ పడి మరీ ముగ్గులు వేశారు. ఎలాగైనా బహుమతి గెలవాలనే పట్టుదలతో 145 మంది పోటీలలో పాల్గొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిళలు ముగ్గులు వేశారు. చుక్కల ముగ్గులకు.. రంగురంగులు వేసి.. అలంకరించారు. ఈముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ ముగ్గుల పోటీల సందర్భంగా అర్చన విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పలు పాటలకు విద్యార్థులు డాన్సులు వేశారు.

చాలా సంతోషంగా ఉంది

నాకు ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. గత ఏడాది కడపలో జరిగిన పోటీలలో పాల్గొన్నా.. బహుమతి రాలేదు. ఈసారి ఎలాగైనా బహుమతి సాధించాలనే.. ముగ్గు వేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నా. ఈ పోటీలో పాల్గొనడానికి కడప నుంచి వచ్చాను.. రాష్ట్ర స్థాయిలో కూడా మొదటి బహుమతిని సాధించాలని అనుకుంటున్నా..

- రమ్య, మొదటి బహుమతి విజేత, కడప

బహుమతి ఏదైనా.. సంతోషమే

పోటీలో పాల్గొనడే ముఖ్యం. బహుమతి ఏదైనా సంతోషమే. వచ్చే సంవత్సరం మొదటి బహుమతి సాధించాలని అనుకుంటున్నా.. ఆంధ్రజ్యోతి ఈ పోటీలు నిర్వహించడం గొప్ప విషయం.

- లక్ష్మి, ద్వితీయ బహుమతి విజేత



కడపలో ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు



కడపలో తృతీయ బహుమతి పొందిన ముగ్గు



కడపలో సునీతకు ద్వితీయ బహుమతి అందచేస్తున్న వికాస్ హరిక్రిష్ణ, అబ్బిగారి నరసయ్య, ఆంజనేయులు



కడపలో తృతీయ బహుమతిని అందచేస్తున్న దృశ్యం



రాయచోటిలో ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు



తృతీయ బహుమతి పొందిన ముగ్గు



ద్వితీయ బహుమతిని అందజేస్తున్న మంత్రి మండిపల్లి సతీమణి హరిత



తృతీయ బహుమతిని అందజేస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

గత ఏడాదీ తృతీయ బహుమతే

-గత ఏడాది ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించాను. ఈసారీ తృతీయ బహుమతే వచ్చింది. మొదటి బహుమతి సాధించాలనే లక్ష్యంతోనే.. పోటీలో పాల్గొన్నా..అయితే తృతీయ బహుమతితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

-హిమబిందు, తృతీయ బహుమతి విజేత

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



తోట రామాంజనేయులు (ఫైల్)

పోరుమామిళ్ల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దమ్మనపల్లెలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె గ్రామానికి చెందిన తోట రామాంజనేయులు (42) అనే రైతు వ్యవసాయం కోసం దాదాపు రూ.13 లక్షలు అప్పులు చేశాడు. గత ఏడాది వరి చేయగా పంట పూర్తిగా దెబ్బతింది ఈ ఏడాది మూడు ఎకరాల్లో టమోటా, ఐదెకరాల్లో వరి సాగు చేసినా.. సక్రమంగా పంటలు చేతికి రాక తీవ్రంగా నష్టపోయాడు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురై డిసెంబరు 30న విషద్రావణం తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అదృశ్యమైన వృద్ధురాలు పెన్నానదిలో శవమై తేలింది



బెల్లంకొండ దస్తగిరమ్మ (ఫైల్)

ప్రొద్దుటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని మోడం పల్లెకు చెందిన బెల్లంకొండ దస్తగిరమ్మ(68) ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమై పెన్నానదిలో శవమై తేలిన సంఘన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే దస్తగిరమ్మ ఈ నెల 2న మోడంపల్లెలోని ఇంటి నుంచి ఆమె బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు 4వ తేదీ టూటౌన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈక్రమంలో ఆదివారం ఉదయం పెన్నానదిలో దస్తగిరమ్మ శవమై తేలింది. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సబ్ జూనియర్, జూనియర్ జిల్లా హాకీ జట్ల ఎంపిక



పులివెందుల టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వైఎస్ఆర్ కడప జిల్లా సబ్ జూనియర్, జూనియర్ హాకీ జట్లను ఎంపిక చేశారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 60మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ హాకీ స్టేడియంలో నిర్వహించిన సెలక్షన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న క్రీడాకారుల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారిని హాకీ కడప జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ పీఈటీ క్రిష్ణమూర్తి, హాకీ సెక్రటరీ శేఖర్ పర్యవేక్షించారు. ఖాన్‌బాషా, అనిల్ కుమార్, డేవిడ్, ఉదయ్‌దీపు, శౌరికుమార్, దినకర్, రవికుమార్ పాల్గొన్నారు.

ఇండోర్ ట్రైనింగ్‌కు మున్సిపల్ కమిషనర్

ప్రొద్దుటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) కెపాసిటీ బిల్డింగ్స్ ఫర్ అర్బన్ శానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఐఎంఎం ఇండోర్‌లో జనవరి 6 నుంచి 9 వరకు నిర్వహించే నేషనల్ ట్రైనింగ్ ప్రొగ్రాంకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఎంపికయ్యారు. రాష్ట్రం నుంచి ప్రొద్దుటూరు, చిత్తూరు కమిషనర్లు ఎంపికైన వారిలో ఉన్నారు.

గోవింద స్వాముల తిరుమల పాదయాత్ర



గాలివీడు నుంచి తిరుమలకు బయలుదేరిన గోవింద మాలధారులు

గాలివీడు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి)5: మండలంలోని గోవింద మాలధారులు ఆదివారం ఉదయం పెద్దూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో గురుస్వామి సగినాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకున్నారు. అనంతరం కాలినడకన తిరుమలకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారికి స్థానికులు మెడికల్ కిట్లను అందజేశారు. అనంతరం పెద్దూరు బ్రాహ్మణ వీధి నుంచి బస్టాండు మీదుగా తరలి వెళ్లారు.

9న పెనగలూరు మండల సమావేశం

పెనగలూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : పెనగలూరు మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 9న మండల పరిషత్ సభా భవనంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విజయ రావు తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు, హాజరు కావాలని ఆయన కోరారు

'ముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహిస్తాం'

ఒంటిమిట్ట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన కోదండ రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ మాజీ చైర్మన్ ముమ్మడి నారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సుబ్బరాయుడు, భక్తులు పాల్గొన్నారు.

మాండవ్య నదిలో ఆక్రమణలు తొలగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిద్ధిగాళ్ల శ్రీనివాసులు

రాయచోటిటౌన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని మాండవ్య నదిలో ఆక్రమణలు తొలగించాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్రమణల కారణంగా మాండవ్య నది కుంచించుకుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వరదలు వచ్చినపుడు నది పరివాహక ప్రాంతంలో ఉన్న సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాజకీయాలకు అతీతంగా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మాండవ్య నదికి ఇరువైపులా రక్షణ గోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు టీవీ సుదర్శన్, ఓబులేసు, జగదీశ్, హరి, భాను తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి సమస్య పరిష్కరించండి

రైల్వేకోడూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మురుగునీటి సమస్య పరిష్కరించాలని పట్టణంలోని సూర్యానగర్ వాసులు కోరుతున్నారు. రోడ్డుపై మురుగు నీరు ప్రవహిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని, పలుసార్లు ప్రజాప్రతినిధుల కు విన్నపాలు చేసుకున్నా ఫలితం లేదని వాపోతున్నారు. ఈ ప్రాంతంలో సిమెంటు రోడ్లున్నా అవి పేరుకు మాత్రమే అన్నట్లు న్నాయని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో నాయకులకు విన్నపాలు చేశామని, అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం, ఆ తర్వాత ఆ విషయం మరచిపోవడం పరిపాటిగా మారిందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సమస్య

ప్రమాదకరంగా రోడ్లు.. ఆందోళనలో ప్రయాణికులు



లక్కిరెడ్డిపల్లె పోలీసు స్టేషన్ వద్ద మలుపు



గొల్లపల్లెకు వెళ్లేదారిలో విరిగిన రోడ్డు

రోడ్లు ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకున్న నాథులు లేరని అంటున్నారు.

లక్కిరెడ్డిపల్లె, జనవరి 5(ఆంధ్రజ్యోతి); మండలంలోని పలు ప్రాంతాల్లో రోడ్డు మలుపులు ప్రమాదకరంగా మారాయి. దినెనపాడుకు వెళ్లే దారిలోని ఉత్తరమేటి హరిజనవాడ వద్ద, పర్వతరెడ్డిగారిపల్లె నుంచిదిన్నె పాడుకు వెళ్లే మార్గంలో, లక్కిరెడ్డిపల్లె టౌన్ పోలీసు స్టేషన్ వద్ద ఉన్న మలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈ ప్రాంతాల్లో మలుపు ఉన్నట్లు సూచిక బోర్డులు గానీ, స్పీడు బ్రేకర్లు గానీ ఏర్పాటు చేయక పోవడంతో గతంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అయినా, అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. లక్కిరెడ్డిపల్లె నుంచి అనంతపురం గంగమ్మ దేవాలయానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. ఈ మార్గంలో కూడా ఇలాంటి ప్రమాదకర మలుపులు ఉన్నాయి ఇక్కడ జరిగిన ఒక ప్రమాదంలో ముగ్గురు యువకులు ప్రాణాలు కోల్పోయారు.

పొంచి ఉన్న ప్రమాదం

నందలూరు : మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ గొల్లపల్లెకు వెళ్లే దారిలోని కాలువ తూము వద్ద సీసీ రోడ్డు విరిగి కాలువలోకి పడిపోయింది. ఈ విషయం వాహనదారులు గుర్తించని పక్షంలో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ దారిలో ఇతర వాహనాలతోపాటు, స్కూలు బస్సులు నడుస్తుంటాయని, ఎలాంటి ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

రోడ్డు ఏర్పాటులో జేసీ ఆదేశాలు బేఖాతర్



రోడ్డు పనులకు అభ్యంతరం తెలుపుతున్న స్థానికులు

రైల్వేకోడూరు(రూరల్), జనవరి 5(ఆంధ్రజ్యోతి): సర్వే చేయకుండానే చేస్తున్న రోడ్డు పనులను ఆపి వేయాలని జాయింట్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను మండల ప్రజా పరిషత్ అధికారులు బేఖాతరు చేశారు. దీంతో స్థానికులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. గత శుక్రవారం అధికారులు పట్టణంలోని లక్ష్మీప్యారడైజ్ ఎదురుగా ఉన్న పంచాయతీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. అయితే, తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే పనులు ఎలా చేస్తారంటూ రోడ్డుకు ఇరువైపులా ఉన్న భవనాల యజమానులు ప్రశ్నించడంతోపాటు, పనులు ఆపివేయాలని కోరారు. అయినా, వారు వినకపోవడంతో జాయింట్ కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన పనులు వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాలను సైతం లెక్క చేయకుండా ఆదివారం మళ్లీ పనులు ప్రారంభించారు. ఎలాంటి కొలతలు లేకుండా రోడ్డు పక్కనే ఉన్న ప్రైవేటు స్థలాలను ఆక్రమిస్తూ రోడ్డు వేస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై మండల అభివృద్ధి అధికారి నాగార్జునను వివరణ కోరగా రోడ్డు పనులను ప్రస్తుతానికి నిలిపివేసినట్లు తెలిపారు. రోడ్డు పక్కన ఉన్న ప్రైవేట్ వ్యక్తులకు సమాచారం అందించి రోడ్డు సర్వే నిర్వహించి పనులు చేస్తామని తెలిపారు.

'అంగన్వాడీ' నోటిఫికేషన్ రద్దు చేయాలి: సీఐటీయూ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు

రాయచోటిటౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గత నెల 23వ తేదీన విడుదల చేసిన అంగన్వాడీ కార్యకర్త పోస్టుల భర్తీ నోటిఫికేషన్ రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బవరం రామాంజులు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 23న జిల్లాలోని 11 అంగన్వాడీ వర్కర్స్, 93 హెల్పర్స్ 12 మినీ వర్కర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. అయితే మదనపల్లె ప్రాజెక్టు పరిధిలోని వేంపల్లె, కురవపల్లి కేంద్రాల్లోని హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వకుండా నోటిఫికేషన్ ఇవ్వడం అన్యాయం అన్నారు. జీవో ప్రకారం అప్పారావు తోట కేంద్రానికి ట్రాన్స్‌ఫర్ పెట్టుకున్న వర్కర్‌కు మొండి చెయ్యి చూపి ఇతరులతో భర్తీ చేసిసొమ్ము చేసుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. అన్నమయ్య జిల్లాలో అనేక చోట్ల రోస్టర్‌లు ఇష్టా నుసారంగా మార్చేశారని తెలిపారు. ఈ నోటిఫికేషన్‌తో రిటైరయ్యేంత వరకు హెల్పర్లు అదే స్థాయిలోనే పని చేయాల్సిన ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాలు చేసి సాధించుకున్న ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్ల జీవోలను అమలు చేయకుండా అన్యాయం చేస్తున్న నోటిఫికేషన్ రద్దు చేసి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఐసీ డీఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిద్దమ్మ, భాగ్యలక్ష్మి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దారి బాగు చేస్తే గృహ నిర్మాణాలు ప్రారంభిస్తాం

● జగనన్న కాలనీ లబ్ధిదారుల వినతి

పెనగలూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : దారి బాగు చేస్తే ఎలాగోలా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని ఊట నీటితో ఇబ్బందులు పడుతున్న పెనగలూరు జగనన్న కాలనీ లబ్దిదారులు తెలియజేస్తున్నారు. మార్చి మొదటి వారానికి నిర్మాణాలు పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరవుతాయని అధికారులు హెచ్చరిస్తున్నారని, అయితే, గృహ నిర్మాణ సామగ్రి కాలనీలోకి తరలించాలంటే అక్కడికి వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. ఈ కాలనీలో ఊటనీరు ఒక సమస్య కాగా, ఆసుపత్రి వెనుక ఉన్న ఇళ్లలోని నీరంతా రోడ్డుపెకి వదులుతున్నారు. ఈ రహదారి గుండానే కాలనీలోకి చేరుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు ఊటనీరు, మరోవైపు ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీటితో ఈ రోడ్డు నిరంతరం నిండి ఉండడంతో, కనీసం ఎడ్లబండ్ల వారు కూడా ఈ మార్గంలో వచ్చేందుకు వెనుకాడుతున్నారు. కనీసం లగేజి ఆటోలు కాని, ట్రాక్టర్ల యజమానులు సైతం ఆ కాలనీలోకి తాము రాలేమని తెగేసి చెబుతుంటారు. అధికారులు స్పందించి పెనగలూరు జగనన్న కాలనీకి వెళ్లే దారిని బాగుచేసి రోడ్డు సౌకర్యం కల్పిస్తే ఇకనుంచి అయినా పనులు ప్రారంభిస్తామని లబ్దిదారులు కోరుతున్నారు.

కోడూరును కమ్మేస్తున్న పొగమంచు

● వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం



రైల్వేకోడూరు-తిరుపతి రోడ్డు కనిపించని విధంగా కమ్ముకున్న పొగమంచు

రైల్వేకోడూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పొగమంచు కారణంగా రైల్వేకోడూరు ప్రాంతంలో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడుతోంది. ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకు పొగమంచు దట్టంగా ఉండడంతో కడప- రైల్వే కోడూరు-తిరుపతి వెళ్లే మార్గంలో వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పలువురు ఉదయం 9 గంటల నుంచి ప్రయాణాలు చేస్తున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి తీవ్రంగా చలి మొదలౌ తోంది. వృద్ధులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. అసలే దెబ్బతిన్న రోడ్లు, ఆపై పొగ మంచు కారణంగా గంట వ్యవధిలో తిరుపతికి వెళ్లాల్సిన వాహనాలకు గంటన్నర సమయం పడుతోంది.

ఘనంగా ప్రసన్న రంగనాథస్వామి కల్యాణోత్సవం



గోదాదేవి, మహాలక్ష్మి రంగనాథ స్వామి కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

రాజంపేట టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : తిరుప్పావై భక్త సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని తోట కల్యాణ మండపంలో గోదాదేవి, మహాలక్ష్మీ, ప్రసన్న రంగనాదస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను స్వర్ణాభరణాలు, పట్టు వస్త్రాలు వివిధ రకాల పుష్పాలతో అలంకరించి కల్యాణవేదికపై ఆసీనులను చేశారు.. గోవు, తులసి పూజ, ఎదుర్కోలు వేడుకలు, తదనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన దేవతామూర్తుల వేషధారణలు భక్తులను అలరించాయి. శ్రీ కాళహస్తి ఉత్తర పీఠాధిపతులు సంపూర్ణానంద గిరిస్వామి వేద ప్రవచనాలు ఆకట్టుకున్నాయి., కల్యాణం అనంతరం ముత్యాల తలంబ్రాలు, అన్నప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో వైద్యశిబిరం



డాక్టర్ చక్రధర్‌ను సత్కరిస్తున్న కొండూరు శరత్‌కుమార్‌రాజు, చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట టౌను, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్లో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కేన్సర్‌తో పాటు అనేక వ్యాధులకు సంబంధించిన వైద్యులు పాల్గొని పేదలకు వైద్యసేవలు నిర్వహించారు. సుమారు 3 లక్షల రూపాయలు విలువ చేసే మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండూరు శరత్‌కుమార్ రాజు మాట్లాడుతూ అడాప్ట్-ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ అమెరికా వారి సౌజన్యంతో తాళ్లపాక, మదనగోపాపురం, హెచ్.చెర్లోపల్లె, ఒంటిమిట్ట, రాచ పల్లె, రాజంపేట చుట్టుపక్కల గ్రామాల పేదలకు గుండె, చర్మ, నరాలు, కళ్లు, ప్రసూతి, చిన్నపిల్ల వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. సేవలందించిన వైద్యులు డాక్టర్ చక్రధర్, డాక్టర్ ఎస్.బాలరాజు, సౌందర్య, మొగిలేశ్వరి, చంద్రశేఖర్‌రెడ్డి, నరసింహ, రామరాజు, సురేంద్ర, యుగంధర్, రాజశేఖర్‌రెడ్డి, రవిరాజు, శ్రీహరినాయుడు, నాగ సంజీవరెడ్డి, చంద్రకళ తదితరులను ఘనంగా సత్కరించారు. నూనెవారిపల్లె రోడ్డులోని డాక్టర్ తోట రామయ్య ఆసుపత్రిలో ఆదివారం డాక్టర్ రెడ్డిదార వరప్రసాద్‌బాబు సహకారంతో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఊపిరితిత్తుల పరీక్షలు, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ తదితర పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్, డాక్టర్ సునీల్, రేడియంట్ ఆసుపత్రి పీఆర్వో బి.సుబ్రమణ్యం, నగేష్, అబ్బిగారి గోపాల్, వెంకటరమణ, వెంకటకుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై నిర్లక్ష్యం తగదు



తలముడిపి గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

గాలివీడు, జనవరి 5(ఆంధ్ర జ్యోతి): అధికారులు భూ సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని తలముడిపి పంచాయతీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూలుకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ సర్పంచులు గీదర ఈశ్వర్‌రెడ్డి, ఫరీద్‌బాషా, నరసింహారెడ్డి, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వీరాంజనేయులు, వెంకటశివారెడ్డి పాల్గొన్నారు.

బాలసదన్ కేంద్రాన్ని సందర్శించిన సబ్‌కలెక్టర్



బాలసదన్ చిన్నారులతో సబ్‌కలెక్టర్ నిదియాదేవి

రాజంపేట టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బాలసదన్ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ నిదియాదేవి పరిశీలించారు. అక్కడ ఉన్న అనాథ విద్యార్థుల యోగ క్షేమాలు,పూర్వాపరాలపై ఆరా తీశారు. వారికి అక్కడ ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని బాలసదన్ సిబ్బందిని ఆదేశించారు.

ఏఐవైఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కృష్ణచైతన్య

రైల్వేకోడూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఈ నెల 9న నిర్వహిస్తున్న ఏఐవైఎఫ్ జిల్లా మొదటి మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి తుమ్మల కృష్ణచైతన్య తెలిపారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో కార్యకర్తలతో నాయకుడు నరసయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం రైల్వే కోడూరు ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా శెట్టిపల్లె నరసయ్య, పాలకొండ సుధీర్ ను ఎన్నుకున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, నాయకులు గణేష్, హరి, వినయ్, శివ, జి. హరి, జాయ్, యువరాజ్, రాజ, వెంకటేష్ తది తరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే



భోగి మంటలు వేస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ప్రైవేటు స్కూళ్ల యజమానులు

రైల్వేకోడూరు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విక్టరీ స్కూలు ఆవరణలో ఆదివారం ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుస్తు సంక్రాంతి వేడుకలు నిరహించారు. భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమం లో విక్టరీ స్కూలు యాజమాన్యం నరసింహారెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'నందలూరును టూరిజం హబ్‌గా మారుస్తాం'

నందలూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : నందలూరును టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తామని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. మండలంలోని కన్యకచెరువు అలుగు పారడంతో ఆదివారం ఆ గ్రామ ప్రజలతో కలిసి గంగమ్మకు టెంకాయ కొట్టి పూలు, పట్టు వస్త్రాలు సమర్పించి, జలహారతి పట్టి, పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ నందలూరు మండలంలో ఉన్న నాలుగు చెరువులకు కాలువలు తవ్వి చెరువుల్లో నీటిని నింపిన కూటమి ప్రభుత్వానికి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్థులతో కలిసి చెరువులో చేప పిల్లలను వదిలారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మండల క్లస్టర్ ఇన్‌చార్జి పసుపులేటి ప్రవీణ్‌కుమార్, మోడపోతుల రాము, నందలూరు నీటిసంఘం అధ్యక్షుడు బూశెట్టి వెంకటసుబ్బయ్య, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గొబ్బిళ్ల సుబ్బరాయుడు, గంటా వాసుదేవయ్య, పల్లె సుబ్రమణ్యం, పాటూరు గ్రామ అధ్యక్షుడు ముమ్మడిశెట్టి రమేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జ్యోతి, నాగిరెడ్డిపల్లె గ్రామ అధ్యక్షుడు గంధం గంగాధర్, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, నాయకులు రామసుబ్బన్న, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు వాణి, ఎంపీ రావు పెంచలయ్య, బుర్రా సుబ్బరాయుడు, నారపుశెట్టి శివ, ఎన్ఆర్ఐ రమణ, రాజా, రమణయ్య, రమేష్, గౌస్‌బేగ్, మున్నూరు బాషా, అమీర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం



టోర్నమెంటును ప్రారంభిస్తున్న కుప్పాల వెంకటసుబ్బయ్య

సిద్దవటం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం మండలంలోని పార్వతీపురం గ్రామ సమీపంలోని మైదానంలో సీజన్-3 క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీల్లో 39 టీములు పాల్గొంటుండగా, ప్రథమ బహుమతి రూ. 60,116 కడప జిల్లా జనసేన నేత అతికారి కృష్ణ, ద్వితీయ బహుమతి రూ.40,116 ఏపీ పంచాయతిరాజ్ చాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరి కుప్పాల వెంకటసుబ్బయ్య, తృతీయ బహుమతిగా ఇవ్వనున్న రూ. 20,116లు రాజంపేట పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి చలపాటి చంద్ర ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కాడె చెంచయ్య నాయుడు, టీడీపీ అధికార ప్రతినిధి రామ్మోహన్‌నాయుడు మన ఊరి కోసం స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ విరాళం

రాజంపేట టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : రాజంపేట మండలంలోని కారంపల్లె ప్రభుత్వ పాఠశాలకు ఎన్ఆర్ఐ కేకే రెడ్డి కంప్యూటర్, మైకు సెట్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలోని పాఠశాలకు కంప్యూటర్, మైకు సెట్ ఇవ్వడమేగాకుండా వేదిక నిర్మిస్తానని, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా కేకే రెడ్డి మాట్లాడుతూ తాను పుట్టిన గ్రామానికి సేవ చేయడం సంతోషంగా ఉందన్నారు. పెద్దకారంపల్లె సర్పంచ్ అచ్చమ్మ, ఉప సర్పంచ్ వెంకటరాజు, ప్రధానోపాధ్యాయుడు సుబ్రమణ్యంరాజు, విద్యాకమిటీ చైర్మన్ కె.నాగలత తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి శోభ

- ఆకట్టుకున్న ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ముగ్గులు
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

కడప కల్చరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీకి విశేష స్పందన లభించింది. కడప, రాయచోటి, రాజంపేటలలో జరిగిన ముగ్గుల పోటీలకు మహిళలకు అధిక సంఖ్యలో పాల్గొని రంగ వల్లులు తీర్చిదిద్దారు. కడప జిల్లా 19 సంవత్సరాలుగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సారథ్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆదివారం స్థానిక ఐటీఐ సమీప వికాస్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్... ఫ్యాషన్ పార్టనర్ డిగ్ సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు ఉత్సాహంగా మహిళలు, యువతులు పాల్గొన్నారు. వికాస్ హైస్కూల్ కరస్పాండెంట్ వికాస్ హరిక్రిష్ణ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసి ముగ్గుల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పదిమందికి కన్సొలేషన్ బహుమతులు పోటీల్లో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.

12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పాల్గొంటున్నా...

ఆంధ్రజ్యోతి ముగ్గుల పోటీలలో 12 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా పాల్గొంటున్నా. రాష్ట్ర స్థాయి పోటీలకు రెండుసార్లు వెళ్లాను. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు వెలిబుచ్చారు.

-ఎస్.శ్వేత, మొదటి బహుమతి (కడప).

ఏడుసార్లు పోటీల్లో పాల్గొన్నా...

ఇప్పటివరకు ఏడుసార్లు ముగ్గుల పోటీలలో పాల్గొన్నా. ఈరోజు ద్వితీయ విజేతగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. వచ్చే సంవత్సరం ప్రథమ విజేతగా నిలిచేందుకు కృషి చేస్తా.

- సునీత, ద్వితీయ బహుమతి (ప్రొద్దుటూరు)

మొదటిసారి పాల్గొన్నా...

ముగ్గుల పోటీలలో మొట్ట మొదటిసారి పాల్గొన్నా. తృతీయ విజేతగా ఎంపిక కావడం చాలా సంతోషాన్నిచ్చింది. మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించిన ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

-జి.అనూష, తృతీయ బహుమతి (ప్రొద్దుటూరు)

రాజంపేటలో...

రాజంపేట, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాజంపేటలోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం జరిగిన ముత్యాల ముగ్గుల పోటీలకు మహిళలు పోటెత్తారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగువల్లులు తీర్చిదిద్దారు. 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు... గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్... ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్)' సహకారంతో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలకు రాజంపేట, కోడూరు, ప్రొద్దుటూరు చుట్టుపక్కల అనేక గ్రామాల నుంచి సుమారు 100 మంది పైబడి మహిళలు హాజరై రంగవల్లులు వేశారు. ముగ్గులు వేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతుల కింద 10 మందిని ఎంపిక చేసి వారికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 10 వేల రూపాయల మొత్తాన్ని అందజేశారు. వారిలో భవితరామం, వి.మరిని, పి.అరుణ, ఆర్.ప్రవల్లిక, నాగమ్మ, వి.సంధ్య, వి.దివ్య, జి.నవీన, ఎస్.విజయలక్ష్మీ, లక్ష్మీదేవి, రెడ్డికళ, విజయలక్ష్మీ, సుమలత ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. మిగిలిన సుమారు 90 మందికి స్టీల్ క్యారియర్ ప్రోత్సాహక బహుమతి కింద అందజేశారు. న్యాయనిర్ణేతలుగా రేణుక, సరిత, సుభద్రమ్మలు వ్యవహరించారు. గిఫ్ట్ హ్యాంపర్‌ల లోగోలను సుప్రజ, కావేరి, నందిని, లక్ష్మీప్రసన్న, రేవతి వేశారు.



కడపలో ముగ్గులను పరిశీలిస్తున్న స్కూల్ ప్రతినిధులు, ఆంధ్రజ్యోతి సిబ్బంది, న్యాయ నిర్ణేతలు



రాజంపేటలో ముగ్గులను పరిశీలిస్తున్న స్కూల్ ప్రతినిధులు, న్యాయనిర్ణేతలు, ఆంధ్రజ్యోతి సిబ్బంది



రాయచోటిలో ముగ్గులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదన్‌మోహన్‌రెడ్డి, ఆంధ్రజ్యోతి సిబ్బంది

5 సార్లు ప్రథమ బహుమతి పొందాను...

నేను ఇప్పటివరకు 5 సార్లు ప్రథమ బహుమతి పొందాను. కడప, రాజంపేటలలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. నేను ప్రొద్దుటూరులో టైలరింగ్, మ్యాచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాను. నా భర్త వీరభద్రుడు (బేల్దారి) ప్రోత్సాహంతో ఇప్పటికే కడప, రాజంపేట తదితర ఆంధ్రజ్యోతి ఏబీఎన్ నిర్వహిస్తున్న పోటీల్లో పదేళ్లుగా పాల్గొంటున్నాను. వాటిల్లో 5 సార్లు ప్రథమ బహుమతి పొందగా మిగిలిన సార్లు ద్వితీయ, తృతీయ బహుమతులు పొందుతూనే ఉన్నాను. ఇది నాకెంతో ఆనందంగా ఉంది. ఈ ముగ్గులను ప్రోత్సహించడం వల్ల మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది. ఇందుకు ఆంధ్రజ్యోతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- వి.సుమలత (ప్రథమ బహుమతి), ప్రొద్దుటూరు.

చాలా ఆనందంగా ఉంది...

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. పోటీల్లో నాకు రెండో బహుమతి రావడంతో ఎంతో సంతోషంగా ఉంది. మహిళలను ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

- విజయలక్ష్మీ (ద్వితీయ బహుమతి), కొత్తమాధవరం

ఆంధ్రజ్యోతి వారికి కృతజ్ఞతలు

మహిళలను ప్రోత్సహిస్తున్న ఆంధ్రజ్యోతి వారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ముగ్గుల పోటీల్లో మూడో బహుమతి 3 రూపాయలు రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఇలాగే మహిళలను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేయాలి.

-ఆకుల రెడ్డికళ (తృతీయ బహుమతి), ఎల్లాగడ్డ, రాజంపేట

రాయచోటిలో...

రాయచోటి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు రాయచోటి పట్టణం ఎగువ అబ్బవరంలో ఉన్న అర్చన విద్యాసంస్థల ఆవరణలో ఆదివారం అట్టహాసంగా జరిగాయి. ఆకాశంలోని హరివిల్లు నేలపై వాలిందా అన్నట్లుగా.. వారం రోజుల ముందుగానే.. సంక్రాంతి సంబరాలు మొదలైనట్లుగా.. మహిళలు పోటీ పడి మరీ ముగ్గులు వేశారు. ఎలాగైనా బహుమతి గెలవాలనే పట్టుదలతో 145 మంది పోటీలలో పాల్గొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మహిళలు ముగ్గులు వేశారు. చుక్కల ముగ్గులుకు.. రంగురంగులు వేసి.. అలంకరించారు. ఈముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ ముగ్గుల పోటీల సందర్భంగా అర్చన విద్యాసంస్థల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. పలు పాటలకు విద్యార్థులు డాన్సులు వేశారు.

చాలా సంతోషంగా ఉంది

నాకు ఈ ముగ్గుల పోటీలో మొదటి బహుమతి రావడం చాలా సంతోషంగా ఉంది. గత ఏడాది కడపలో జరిగిన పోటీలలో పాల్గొన్నా.. బహుమతి రాలేదు. ఈసారి ఎలాగైనా బహుమతి సాధించాలనే.. ముగ్గు వేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నా. ఈ పోటీలో పాల్గొనడానికి కడప నుంచి వచ్చాను.. రాష్ట్ర స్థాయిలో కూడా మొదటి బహుమతిని సాధించాలని అనుకుంటున్నా..

- రమ్య, మొదటి బహుమతి విజేత, కడప

బహుమతి ఏదైనా.. సంతోషమే

పోటీలో పాల్గొనడే ముఖ్యం. బహుమతి ఏదైనా సంతోషమే. వచ్చే సంవత్సరం మొదటి బహుమతి సాధించాలని అనుకుంటున్నా.. ఆంధ్రజ్యోతి ఈ పోటీలు నిర్వహించడం గొప్ప విషయం.

- లక్ష్మి, ద్వితీయ బహుమతి విజేత



రాజంపేటలో ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు



రాజంపేటలో తృతీయ బహుమతి పొందిన ముగ్గు



రాజంపేటలో విజయలక్ష్మికి ద్వితీయ బహుమతి అందచేస్తున్న శరత్‌కుమార్‌రాజు కుటుంబ సభ్యులు



రాజంపేటలో ఆకుల రెడ్డికళకు తృతీయ బహుమతి అందచేస్తున్న దృశ్యం



రాజంపేటలో పదిమందికి కన్సొలేషన్ బహుమతులు అందచేస్తున్న శరత్‌కుమార్‌రాజు, తదితరులు



రాయచోటిలో ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు



తృతీయ బహుమతి పొందిన ముగ్గు



ద్వితీయ బహుమతిని అందజేస్తున్న మంత్రి మండిపల్లి సతీమణి హరిత



తృతీయ బహుమతిని అందజేస్తున్న మదన్‌మోహన్‌రెడ్డి

గత ఏడాదీ తృతీయ బహుమతే

-గత ఏడాది ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలో పాల్గొని తృతీయ బహుమతిని సాధించాను. ఈసారీ తృతీయ బహుమతే వచ్చింది. మొదటి బహుమతి సాధించాలనే లక్ష్యంతోనే.. పోటీలో పాల్గొన్నా..అయితే తృతీయ బహుమతితో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

-హిమబిందు, తృతీయ బహుమతి విజేత



కడపలో ద్వితీయ బహుమతి పొందిన ముగ్గు



కడపలో తృతీయ బహుమతి పొందిన ముగ్గు



కడపలో సునీతకు ద్వితీయ బహుమతి అందచేస్తున్న వికాస్ హరిక్రిష్ణ, అబ్బిగారి నరసయ్య, ఆంజనేయులు



కడపలో తృతీయ బహుమతిని అందచేస్తున్న దృశ్యం

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య



తోట రామాంజనేయులు (ఫైల్)

పోరుమామిళ్ల, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన దమ్మనపల్లెలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె గ్రామానికి చెందిన తోట రామాంజనేయులు (42) అనే రైతు వ్యవసాయం కోసం దాదాపు రూ.13 లక్షలు అప్పులు చేశాడు. గత ఏడాది వరి చేయగా పంట పూర్తిగా దెబ్బతింది ఈ ఏడాది మూడు ఎకరాల్లో టమోటా, ఐదెకరాల్లో వరి సాగు చేసినా.. సక్రమంగా పంటలు చేతికి రాక తీవ్రంగా నష్టపోయాడు. ఈ నేపథ్యంలో అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురై డిసెంబరు 30న విషద్రావణం తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. ప్రభుత్వం రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అదృశ్యమైన వృద్ధురాలు పెన్నానదిలో శవమైతేలింది



బెల్లంకొండ దస్తగిరమ్మ (ఫైల్)

ప్రొద్దుటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని మోడం పల్లెకు చెందిన బెల్లంకొండ దస్తగిరమ్మ(68) ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమై పెన్నానదిలో శవమై తేలిన సంఘన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే దస్తగిరమ్మ ఈ నెల 2న మోడంపల్లెలోని ఇంటి నుంచి ఆమె బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో వారి కుటుంబసభ్యులు టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు 4వ తేదీ టూటౌన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈక్రమంలో ఆదివారం ఉదయం పెన్నానదిలో దస్తగిరమ్మ శవమై తేలింది. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సబ్ జూనియర్, జూనియర్ జిల్లా హాకీ జట్ల ఎంపిక



పులివెందుల టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వైఎస్ఆర్ కడప జిల్లా సబ్ జూనియర్, జూనియర్ హాకీ జట్లను ఎంపిక చేశారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 60మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివారం స్థానిక వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ హాకీ స్టేడియంలో నిర్వహించిన సెలక్షన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న క్రీడాకారుల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారిని హాకీ కడప జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. కార్యక్రమాన్ని రిటైర్డ్ పీఈటీ క్రిష్ణమూర్తి, హాకీ సెక్రటరీ శేఖర్ పర్యవేక్షించారు. ఖాన్‌బాషా, అనిల్ కుమార్, డేవిడ్, ఉదయ్‌దీప, శౌరికుమార్, దినకర్, రవికుమార్ పాల్గొన్నారు.

ఇండోర్ ట్రైనింగ్‌కు మున్సిపల్ కమిషనర్

ప్రొద్దుటూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) కెపాసిటీ బిల్డింగ్స్ ఫర్ అర్బన్ శానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఐఎంఎం ఇండోర్‌లో జనవరి 6 నుంచి 9 వరకు నిర్వహించే నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాంకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఎంపికయ్యారు. రాష్ట్రం నుంచి ప్రొద్దుటూరు, చిత్తూరు కమిషనర్లు ఎంపికైన వారిలో ఉన్నారు.

ఘనంగా ప్రసన్న రంగనాథస్వామి కల్యాణోత్సవం

రాజంపేట టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): తిరుప్పావై భక్త సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని తోట కల్యాణ మండపంలో గోదాదేవి, మహాలక్ష్మీ, ప్రసన్న రంగనాథస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి అమ్మవార్లను స్వర్ణాభరణాలు, పట్టు వస్త్రాలు వివిధ రకాల పుష్పాలతో అలంకరించి కల్యాణవేదికపై ఆసీనులను చేశారు.. గోవు, తులసి పూజ, ఎదుర్కోలు వేడుకలు, తదనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు వేసిన దేవతామూర్తుల వేషధారణలు భక్తులను అలరించాయి. శ్రీ కాళహస్తి ఉత్తర పీఠాధిపతులు సంపూర్ణానంద గిరిస్వామి వేద ప్రవచనాలు ఆకట్టుకున్నాయి., కల్యాణం అనంతరం ముత్యాల తలంబ్రాలు, అన్నప్రసాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ముత్యాల ముగ్గులకు విశేష స్పందన


పద్మకు ద్వితీయ బహుమతి అందజేస్తున్న ఆర్.గురుప్రసాద్


ద్వితీయ బహుమతి పొందిన ముత్యాల ముగ్గు


వి.రాజేశ్వరికి తృతీయ బహుమతి అందజేస్తున్న పచ్చిపాల తులసీ


తృతీయ బహుమతి పొందిన ముగ్గు

మదనపల్లె, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మదనపల్లెలో ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. ఇందుకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల వేదికైంది. రంగువల్లులకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. ఇందులో మదనపల్లెతోపాటు పీలేరు, పుంగనూరు, బి.కొత్తకోట, తంబళ్లపల్లె చెందిన 76 మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు..సంతూర్ ముత్యాల ముగ్గులపోటీలు..గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్..ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా(ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సంయుక్త ఆధ్వర్యంలో జరిగాయి. ఇందులో భాగంగా ఈ పోటీలకు స్థానిక జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలు, ఆర్.కె.జ్యువెలర్స్, ఎస్.ఎ.నస్రీన్‌తాజ్‌లు స్పాన్సర్స్‌గా వ్యవహరించారు. ఉదయం 10:30 గంటలకు ప్రారంభమైన రంగువల్లుల పోటీలు మధ్యాహ్నం ఒంటిగంట వరకూ జరిగాయి. ఈ పోటీలలో మదనపల్లెకు చెందిన వి.రెడ్డిరాణి 33 పాయింట్లతో ప్రథమబహుమతి, మదనపల్లెకు చెందిన ఎ.పద్మ 32 పాయింట్లతో రెండో బహుమతి, పట్టణానికే చెందిన వి.రెడ్డిరాజేశ్వరి 29 పాయింట్లతో తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. వారికి ప్రథమ బహుమతి కింద రూ.6వేల విలువైన గ్యాస్‌స్టవ్, ద్వితీయ బహుమతి కింద రూ.4వేల విలువ చేసే మిక్సీ, తృతీయ బహుమతి కింద రూ.3వేల విలువ చేసే పాన్‌సెట్ ప్రదానం చేశారు. అలాగే ముగ్గుల పోటీల్లో 76 మంది మహిళలు, విద్యార్థినులు పాల్గొనగా, వారిలో మిగిలిన 73 మందికి ప్రార్టీస్‌పెన్స్ కింద టీ కప్పులసెట్ అందజేశారు. ఈ ముత్యాల ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, స్పాన్సర్స్ జ్ఞానాబింక డిగ్రీ కళాశాల అధినేత డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, ఆర్.కె.జువెలర్స్ అధినేత పచ్చిపాల తులసి, ఎస్ఏ నస్రీన్‌తాజ్‌లు హాజరయ్యారు. అలాగే న్యాయనిర్ణేతలుగా నిమ్మనపల్లె మండల ఎంఈవో ఎంఆర్‌పద్మావతి, గ్రామజ్యోతి స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు బి.సుభద్ర, వ్యాఖ్యాతగా బాస్ వ్యవస్థాపక, అధ్యక్షుడు పీటీఎం శివప్రసాద్ వ్యవహరించారు. విజేతలకు మొదటి బహుమతిని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, రెండో బహుమతిని ఆర్.గురుప్రసాద్, తృతీయ బహుమతిని ఆర్.కె.జ్యువెలర్స్ పి.తులసీ, కన్సోలేషన్ బహుమతులను ఎస్.ఎ.నస్రీన్‌తాజ్ చేతులు మీదుగా అందజేశారు.

సంప్రదాయాలను గుర్తుచేసేదే సంక్రాంతి

మదనపల్లె, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మన సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుచేసేదే సంక్రాంతి పండుగని మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ గ్రామాల్లో సంక్రాంతి పండుగ చాలా వైభవంగా జరిగేదని, కొత్తగా వేసిన పంట ఇంటికి రావడం, హరిదాసులు, ముగ్గులు, గొబ్బెమలు మాచిన్న తనంలో ఉండేవి. ప్రస్తుతం అవన్నీ చాలా వరకు కనుమరుగయాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న టెక్నాలజీ, అర్బనైజేషన్ కారణాలుగా కమిషనర్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడాన్ని అభినందించారు. ఈ సందర్భంగా స్పాన్సర్ రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచీకరణ నేపథ్యంలో మన సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోతున్న నేపథ్యంలో ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడాన్ని కొనియాడారు. ఇక్కడ మహిళలు వేసిన రంగవల్లులు చూస్తే ఇక్కడే సంక్రాంతి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ మహిళలు వేసిన ముగ్గులు పండుగ విశిష్టతను తెలియజేస్తాయని గురుప్రసాద్ పేర్కొన్నారు. అనంతరం వ్యాఖ్యాత బాస్ అధినేత పీటీఎం శివప్రసాద్, స్పాన్సర్ ఆర్.కె. జ్యువెలర్స్ అధినేత్రి పచ్చిపాల తులసి, న్యాయ నిర్ణేతలు ఎంఆర్ పద్మావతి, బి.సుభద్ర, ఎస్.ఎ.నస్రీన్‌తాజ్‌లు సంక్రాంతి పండుగ విశిష్టత, సంస్కృతి, సాంప్రదాయాలను వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథితోపాటు స్పాన్సర్స్, న్యాయనిర్ణేతలను


కన్సోలేషన్ బహుమతి అందజేస్తున్న స్పాన్సరర్ ఎస్.ఎ.నస్రీన్‌తాజ్

ఆంధ్రజ్యోతి-ఏబీఎస్ సిబ్బంది జ్ఞాపికను అందజేశారు. మరోవైపు ఆది నుంచీ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు వెంకటసుబ్బయ్య, రెడ్డెప్ప, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, మాజీకౌన్సిలర్ ఎస్.బాలగంగాధర్‌రెడ్డికి స్థానిక ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.


మదనపల్లె జడ్పీ హైస్కూల్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు


ఎస్.ఎ.నస్రీన్‌తాజ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న ఆంధ్రజ్యోతి సిబ్బంది


ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు, అతిథులు పద్మావతి, సుభద్ర, పి.తులసీ, ఎస్.ఎ.నస్రీన్‌తాజ్

వాహనం ఢీకొని కృష్ణ జింక మృతి



ములకలచెరువు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వాహనం ఢీకొని కృష్ణ జింక మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ముంబాయి - చెన్నై జాతీయ రహదారిలోని పెద్దపాళ్యం సమీపంలో ఉన్న మావిళ్ళవారిపల్లె క్రాస్ వద్ద రోడ్డు దాటుతున్న కృష్ణ జింకను గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కృష్ణ జింక తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందింది. సంఘటనా స్థలాన్ని బురకాయలకోట సెక్షన్ ఫారెస్ట్ ఆఫీసర్ షబీన్‌తాజ్, బీట్ ఆఫీసర్లు ప్రకాష్, గోపాల్‌లు పరిశీలించి జింక కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించి దహనం చేశారు.

భూ తగాదాలో ముగ్గురిపై కేసు నమోదు

నిమ్మనపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భూ తగాదాలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రమేష్‌బాబు తెలిపారు. మండలంలోని దిన్నిమీద జంగంపల్లికి చెందిన రైతు హరి తన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా అదే గ్రామానికి చెందిన జి.శ్రీరాములు, చంద్ర, జి.రవిలు హరి దున్నే భూమిలో తమకు కూడా వాటా ఉందంటూ గొడవకు దిగారు. ఈ క్రమంలో హరిపై కొడవళ్లదాడి చేయండంతో హరికి తీవ్ర గాయాలయ్యాయి. హరిని మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదంలో గాయపడ్డ యువకుడు మృతి

కలకడ, జనవరి 5(ఆంధ్రజ్యోతి):రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు రెడ్డిబాష(19) చికిత్సపొందుతూ మృతి చెందినట్లు ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపారు. కేవీపల్లె మండలం బురుజుకాడపల్లెకు చెందిన రెడ్డిబాషా గత నెల 31న ద్విచక్ర వాహనంలో వెళుతుండగా వాహనం అదుపుతప్పి కిందపడడంతో గాయాలయ్యాయి. ఈ క్రమంలో యువకుడిని కుటుంబ సభ్యులు చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు.

వాహనం తొక్కడంతో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం

ములకలచెరువు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఓ గుర్తుతెలియని వ్యక్తి రోడ్డుపై పడుకుని ఉండగా ఆ సమయంలో అటుగా వచ్చిన ఐచర్ వాహనం తొక్కడంతో దుర్మరణం చెందాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు...ములకలచెరువు బస్టాండు సర్కిల్ వద్ద ఆదివారం రాత్రి 8.30 గంటల సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి అతిగా మద్యం తాగి ముంబాయి - చెన్నై జాతీయ రహదారిపై పడుకున్నాడు. ఈ క్రమంలో కదిరి నుంచి మదనపల్లె వైపు వెళ్తున్న ఓ ఐచర్ వాహనం గుర్తుతెలియని వ్యక్తిని ఎడమ వైపు కొంత భాగం తొక్కి ముందుకెళ్లింది. అక్కడున్న స్థానికులు గమనించి గట్టిగా కేకలు వేయడంతో వాహన డ్రైవర్ అతని మీద వెళ్లకుండా పక్కకు తిప్పాడు. దీంతో వ్యక్తి ఎడమ వైపు చేయి, తలకు బలమైన గాయాలుకావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలిచారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదం ఎలా జరిగిందో దుకాణాల ముందున్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. పెద్దతిప్పసముద్రం మండలాకి చెందిన వ్యక్తిగా తెలుస్తోంది.

చికిత్సపొందుతూ యువకుడు మృతి


వినోద్‌కుమార్(ఫైల్)

ములకలచెరువు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): పెళ్ళి చేయలేదని ఓ యువకుడు మనస్తాపం చెంది ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు... ములకలచెరువు మండలం దేవళచెరువు పంచాయతీ మావిళ్లవారిపల్లెకు చెందిన రైతు వసంతకుమార్ కుమారుడు వినోద్‌కు మార్(27) డిగ్రీ పూర్తి చేసి ఇంటి పట్టునే ఉన్నాడు. ఈ క్రమంలో ఈ నెల 2వతేదీన టమోటా పంట కు కొట్టడానికి తెచ్చి పెట్టిన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించాడు. గమ నించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. తన కుమారుడు త్వరగా పెళ్ళి చేయలేదని ఆత్మహత్య చేసుకున్నట్లు వసంతకుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెడ్డిజ్యోతి కుటుంబానికి పరామర్శ

నిమ్మనపల్లి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండయ్యగారిపల్లి పంచాయతి కొమ్మిరెడ్డిగారిపల్లి చెందిన రెడ్డిజ్యోతి కుటుంబాన్ని ఆదివారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహన్ బాషా కుమారుడు జునైద్‌అక్బరీ, మండల టీడీపీ నాయకులు పరామర్శించారు. రెడ్డిజ్యోతి ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన తెలిసిందే. దీంతో బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులకు టీడీపీ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జనసేన నాయకులు తోట కళ్యాన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కిరణ్ సమక్షంలో యువత బీజేపీలో చేరిక


మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న మండల వాల్మీకి సంఘ నాయకులు

వాల్మీకిపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం మండలానికి చెందిన వాల్మీకి సంఘ అధ్యక్షుడు విష్ణుచైతన్య ఆధ్వర్యంలో వాల్మీకి సంఘ నాయకులు, యువత సుమారు 50మందికి పైగా ఆదివారం కలికిరిలోని బీజేపీ కార్యాలయంలో మాజీ సీఎం బీజేపీ నాయకుడు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ సీఎం కిరణ్‌ను యువత, నాయకులు శాలువలతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే మండలంలోని పలువురు కూటమి పార్టీల నాయకులు మాజీ సీఎంను కలిసి గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు, యువత పాల్గొన్నారు.

వెలుగు స్కూల్ పిల్లలకు బియ్యం వితరణ


వెలుగు స్కూల్‌పిల్లలకుబియ్యం, నిత్యావసరాలు అందిస్తున్న భారత్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ యాజమాన్యం

మదనపల్లె అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి):మదనపల్లె పట్టణం అమ్మచెరువు మిట్టలో వెలుగు ప్రత్యేక పాఠశాల్లో చదువుతున్న దివ్యాంగపిల్లలకు బి.కొత్తకోటకు చెందిన భారత్ ఇంగ్లీషు మీడియం స్కూల్ యాజమాన్యం ఆదివారం బియ్యం, వస్త్రాలు, నిత్యావసర వస్తువులు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ జహ్నారా, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ వెలుగు సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గురించి తెలుసుకుని ఈ నూతన సంవత్సరం పురష్కరించుకుని పిల్లలకు యూనిఫామ్, బియ్యం అందజేశామన్నారు. ఈ సందర్భంగా దాతలను వెలుగు స్కూల్ సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కన్వీనర్ భాగ్యలక్ష్మీ, సోషియల్ వర్కర్ గీతా, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు

గుర్రంకొండ, జనవరి 5(ఆంధ్రజ్యోతి):ఉద్యోగులు అంకితాభావంతో పని చేస్తే మంచి గుర్తింపు వస్తుందని రాజంపేట పార్లమెంటరీ టీడీపీ మైనారిటీ కార్యదర్శి నౌషాద్‌అలీ కొనియాడారు. మండలంలోని తరిగొండ ట్రాన్స్‌కో లైన్‌ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న వాసుదేవనాయుడు పదోన్నతిపై కేవీబీపురంకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను తరిగొండ టీడీపీ నాయకులు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు వృత్తిపట్ల అంకితాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రబాబు, ప్రదీప్‌చంద్, రాజన్న, రమణారెడ్డి, నరసింహులు, నవీద్, రమణలు పాల్గొన్నారు.


వాసుదేవనాయుడుని సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

అనధికార పింఛన్ల ఏరివేతకు రంగం సిద్ధం

పెద్దతిప్పసముద్రం జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వంలో అనధికారికంగా పొందుతున్న పింఛన్లను సోమవారం అధికారులు తనిఖీచేయనున్నారు. ఇందు కోసం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో పింఛన్ల ధ్రువీకరణ ప్రక్రియ కోసం 12 మందితో కమిటీ వేసినట్లు ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో డాక్టర్ల బృందం ఉంటుందని ఈ బృందానికి సహకారం అందించేందుకు ఆయా గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లను కూడా కమిటీలో ఏర్పాటు చేశారన్నారు. ఆయా గ్రామాల్లోని దివ్యాంగ, అనారోగ్య పింఛన్లు పొందుతున్న లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వాటి స్థితిగతులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికను పంపుతామన్నారు. ఈ పరిశీలన ఈనెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. మండలంలో మొత్తం 70 అనారోగ్య పింఛన్లు వస్తున్నాయని సోమవారం ఉదయం 10 గంటల నుంచి పీటీఎంలో పింఛనుల పరిశీలిస్తారన్నారు. అనంతరం అంకిరెడ్డిపల్లె, కందుకూరు, మొరుసుపల్లె, పట్టెంవాం డ్లపల్లెలో పింఛన్లు పరిశీలిస్తారన్నారు. 7 వతేదీన కాట్నగల్లు, రంగసముద్రం, రాపూరివాండ్లపల్లెలోనూ 8వ తేదీన మల్లెల, బూర్లపల్లె , తుమ్మరకుంట -1, తుమ్మరకుంట -2, టి.సదుం పంచాయతీలో కమిటీ ఆధ్వర్యంలో పింఛన్లు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని ఎంపీడీవో తెలిపారు.

సత్యమ్మతల్లి ఆలయ అభివృద్ధికి దాతల సాయం


విలేకరులతో మాట్లాడుతున్నసత్యమ్మతల్లి ఆలయ చైర్మన్ పులి సత్యారెడ్డి

వాల్మీకిపురం, జనవరి 5(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం మండలంలోని గండబోయనపల్లె కోటలో వెలసిన సత్యమ్మతల్లి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించారు. గ్రామానికి చెందిన చిచ్చిలి రాజారెడ్డి తనయుడు నిరంజన్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఆలయ గోపుర నిర్మాణానికి రూ.20లక్షలు విరాళం ప్రకటించారు. ఆదివారం అమ్మవారి ఆలయానికి విచ్చేసిన దాతల కుటుంబీకులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ వెలుపల జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ రాజగోపురం నిర్మాణం తమ కుటుంబ సభ్యులే చేపట్టనున్నట్లు తెలిపారు. దాతల కుటుంబీకులను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ రాజగోపురం నిర్మాణ పనులు సంక్రాతి తరువాత ప్రారంభించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుత్యారెడ్డి, సర్పంచ్ గుర్రప్ప, కమిటీ సభ్యులు విజయభాస్కర్‌రెడ్డి, చక్రపాణి, ఓబుల్‌రెడ్డి, అమరనాథరెడ్డి, సత్యానారాయణరెడ్డి, జయకుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, రెడ్డెప్ప, అర్చకులు ఉత్తన్నస్వామి, తదితరులు పాల్గొన్నారు.

8న ప్రభుత్వ ఐటీఐలో జాబ్ మేళా

తంబళ్లపల్లె, జనవరి 5(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె మండల కేంద్రంలోని టీఎస్‌వీఎస్‌ఆర్‌ఎం ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 8వ తేదీన (బుధవారం) నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీఐ టీవో నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ మేళా జరుగుతుందన్నారు. ఈ మేళాకు ముత్తూట్ ఫైనాన్స్(జాబ్- జూనియర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్), టాటా క్యాపిటల్ (జాబ్-సేల్స్ రెప్రెసెంటేటివ్, బ్రాంచ్ మేనేజరు) కంపెనీలు హాజరవుతాయన్నారు. ఇంటర్, ఐటీఐ, డిగ్రీ చదివి 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు జిరాక్స్, ఆధార్, పాస్‌పోర్టు సైజు ఫోటోలతో 8వ తేదీ ఉదయం 10 గంటలకు తంబళ్లపల్లె ప్రభుత్వ ఐటీఐలో హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ చౌడయ్య ఫోన్ నెం:9618655759 నెంబరులో సంప్రదించాలని టీవో కోరారు.

9న మల్లయ్యకొండ పనులకు బహిరంగ వేలం

తంబళ్లపల్లె, జనవరి 5(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లయ్యకొండ మల్లికార్జున స్వామి దేవస్థానానికి సంబంధించిన పనులకు ఏడాది పాటు హక్కులను పొందడానికి ఈ నెల 9వ తేదీన (గురువారం) బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మునిరాజ తెలిపారు. తలనీలాలు సేకరించుకొను హక్కు కోసం ధరావత్తు రూ.1లక్ష, వాహనాల టోల్ గేట్ వసూలు కోసం ధరావత్తు రూ.1లక్ష, పూజా సామగ్రి విక్రయించుకొనుటకు గౌరమ్మ ఆలయం వద్ద దరావత్తురూ.50వేలు, ఏనుగుమల్లమ్మ ఆలయం వద ధరావత్తు రూ.50 వేలు, వీరన్న గెవి వద్ద ధరావత్తు రూ.10వేలు, దేవస్థానము వద్ద కొబ్బరి చిప్పలు సేకరించుకొనుటకు ధరావత్తురూ.50వేలు, కొండపైన దుకాణాలకు గేటు వసూలుకు ధరావత్తు రూ.50వేలు, చెప్పులు పోగు చేసుకొనుటకు(ఫిబ్రవరి 25, 26, 27 మూడు రోజులు మాత్రమే.)ధరావత్తు రూ.10వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంలో హెచ్చుపాటదారులకు ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 2026 జనవరి 31వ తేదీ వరకు హక్కులు ఉంటాయన్నారు. 9న ఉదయం 11 గంటలకు మల్లయ్యకొండ పైన దేవదాయశాఖాధికారుల ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. ఇంతకుముందు పాటపాడి దేవస్థానానికి బకాయి ఉన్న వారు వేలంలో పాల్గొనడానికి అనర్హులన్నారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీతో పాటు, సూచించిన ధరావత్తు చెల్లించి పాల్గొనాలని ఈవో కోరారు.


మాలల సింహ గర్జనను జయప్రదం చేయండి

●మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శనం


మాట్లాడుతున్న యమలాసుదర్శనం

మదనపల్లె అర్బన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ మాలల సింహగర్జన బహిరంగ సభను అందురూ పాల్గొని జయప్రదం మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు యమలా సుదర్శనం పేర్కొన్నారు. మదనపల్లెలోని దేశాయ్ పంక్షన్ హాల్‌లో ఆదివారం రాయలసీమ మాలల సింహగగర్జన సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు సుదర్శనం మాట్లాడుతూ మార్చి 2వ తేదీన తిరుపతి ఎస్వీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న రాయలసీమ మాలల సింహగర్జన బహిరంగ సభను అందురూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మాలల సింహగర్జన జేఏసీ కమిటీని ఏర్పాటు చేశారు. పల్లె, పట్టణం నుంచి అధిక సంఖ్యలో సింహగర్జనలో పాల్గొని సత్తా చాటాలన్నారు. మాలలు ఐక్యంగా ఉండి ఎస్సీ వర్గీకరణ నిలుపుదల చేయాలని, భారతరాజ్యాంగాన్ని కాపాడేలా పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అశోక్ రత్నం, గడండనాగముని, స్వర్ణ వెంకయ్య, తిరుపతి ప్రభాకర్, మధు, కడప జేవీ రమణ, న్యాయవాధి రమేష్, పీలేరు చంద్రయ్య, డాక్టర్ యమలాచంద్రయ్య, కెళావాతి మణి, శివయ్య, కందస్వామి, మల్లెలమోహన్, లక్ష్మీపతి, వెంకటస్వామి, సుధాకర్, నాగార్జున అంజప్ప, నాగరాజ పాల్గొన్నారు.

శభాష్ కండక్టర్ గిరిజమ్మ


దొరికిన బంగారు గొలుసును అందిస్తున్న కండక్టర్ గిరిజమ్మ

మదనపల్లె అర్బన్, జనవరి 5(ఆంధ్రజ్యోతి):మదనపల్లెకు చెందిన ఆర్టీసీ కండక్టర్ గరిజమ్మ తన నిజాయితీని చాటుకున్నారు. ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సులో రూ. 2.50 లక్షలు విలువ చేసే బంగారు గొలుసును శనివారం రాత్రి పోగొట్టుకున్నాడు. బస్సులో దొరికిన బంగారు గొలుసును నిజాయితీగా మదనపల్లె టూటౌన్ సీఐ రామచంద్రకు కండక్టర్ గిరిజమ్మ అందజేశారు. సీఐ ఆదేశాలతో ఏఎస్ఐ రమణ, కానిస్టేబుట్ మహేష్‌లు గొలుసుపోగొట్టుకున్న వక్తి కోసం గాలించారు. రంగంపేటకు చెందిన శివకుమార్‌ను గుర్తించి అతనిని మదనపల్లె స్టేషన్‌కు పిలిపించి 40 గ్రాముల బంగారు గొలుసును అప్పజెప్పారు. ఈ సందర్భంగా గిరిజమ్మను, ఆమె నిజాయితీని శభాష్ అంటూ వారు అభినందించారు.

ఘనంగా పెద్దపాళ్యంలో ఉరుసు

ములకలచెరువు, జనవరి 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపాళ్యం సమీపంలో వెలసిన హజరత్ సయ్యద్ సులేమాన్‌షావలి దర్గా ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి దర్గాలో గంధోత్సవం వైభవంగా జరిగింది. పీర్ల చావిడి నుంచి మత గురువులు ఊరేగింపుగా గంధాన్ని దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సమర్పించారు. అలాగే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఖవ్వాలీ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.